జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం | 22 | జనవరి | 2025 ◆ పేజీలు : 12



# మొదటిరోజు గ్రామసభలు ప్రశాంతం

## జిల్లా వ్యాప్తంగా 223 గ్రామసభల నిర్వహణ
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
## అధికారులతో టెలి కాన్ఫరెన్స్



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా మొదటి రోజైన మంగళవారం నల్గొండ జిల్లా వ్యాప్తంగా 223 గ్రామసభలు, 48 మున్సిపల్ వార్డు సభలను ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గ్రామ, వార్డు సభల నిర్వహణ విషయమై మంగళ వారం ఆమె మండలాల ప్రత్యేక అధికారులు,

మిగతా 2 లో...



# మొదటి రోజు నల్గొండ జిల్లాలో 223 గ్రామ సభలు

## రేషన్ కార్డులకు 10500..ఇందిరమ్మ ఇండ్లకు 8029 కొత్త ధరఖాస్తులు
## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
## వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎంకు వెల్లడి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రజాపాలన గ్రామ సభలలో మొదటి రోజు నల్గొండ జిల్లాలో 223 గ్రామ సభలు,48 వార్డ్ సభలు నిర్వహించామని,రేషన్ కార్డులకు 10500,ఇంది రమ్మ ఇండ్లకు 8029 కొత్త ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి

మిగతా 2 లో...

- కేటీఆర్ ఫ్లెక్సీల తొలగింపు పై మున్సిపల్ కార్యాలయం లో బిఆర్ఎస్ నేతల ఆందోళన
- బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల తోపులాట
- ధ్వంసమైన ఫర్నిచర్
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల ను స్టేషన్ కు తరలించిన పోలీసులు
- ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతుకులను నొక్కడమా?
- కోమటిరెడ్డి అనుచరుల అరాచకాలు పరాకాష్టకు చేరాయి
- త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరం అవ్వడం ఖాయం
- ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకత
- అది చూసి కాంగ్రెస్ పార్టీకి ఏం చేయాలో తోయక భారాస పార్టీ నాయకులపై దాడులు
- ఐదేళ్లలో నల్లగొండ మున్సిపాలిటీ ఏలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గమనిస్తున్నారు
- కోమటిరెడ్డి ఇద్దరి అనుచరుల చుట్టే పాలన నడుస్తుంది
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఫైర్
- పరినితి లేకుండా మాట్లాడటం సిగ్గుచేటు
- దాడులు చేస్తే ప్రతిదాడులు తప్పవు
- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక

# నల్లగొండ జిల్లాలో... తీవ్ర ఉద్రిక్తత....





*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్గొండ జిల్లాలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళ వారం జరగాల్సిన రైతు మహా ధర్నా కార్యక్రమానికి నల్లగొండ పోలీసులు అనుమతులు ఇవ్వని విషయం తెలిసిందే. అలాగే కోర్టు కూడా ఈ నెల 27కు ఈ కేసు వాయిదా వేసింది. మహా ధర్నా కోసం ఏర్పాట్లలో భాగంగా నల్లగొండలో భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలను ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేశారని మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగించి వేశారు. ఈ విషయ పై ఆగ్రహం వ్యక్తం చేసిన

మిగతా 2 లో...

- గ్రామ సభలలో అనుహ్యాస్పందన
- ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దు
- కెసిఆర్ కుటుంబ పాలనతో దోచుకొని దాచుకున్నారు
- రైతులకు క్షమాపణ చెప్పి ప్రజాక్షేత్రంలోకి రండి
- భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామెల్

# ప్రజల పాలనలో.. ప్రజల వద్దకే ప్రభుత్వం



*తుంగతుర్తి, జనవరి 21, (ప్రజాజ్యోతి)*

ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకు వచ్చి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పేర్కొన్నారు. మంగళవారం తుంగ తుర్తి నియోజకవర్గ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో

మిగతా 2 లో...

# కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య

- కాంగ్రెస్ నాయకుల వల్లనే కరువు, ఫ్లోరైడ్ పెరిగింది
- ప్రజాక్షేత్రంలో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు
- ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు
- కోమటిరెడ్డి ఊళ్లోకి పోతే తిరుగుబాటు తప్పదు
- గ్రామసభల్లో ప్రజల చైతన్యం కనపడింది
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, వారి అనుచరులపై జరిగిన ఘర్షణకు సంబంధించి కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో

మిగతా 2 లో...

# ప్రజల పాలనలో... ప్రజల వద్దకే ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి... )

ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వం అమలు చేయాలనుకున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ వినియోగించుకోవాలని కోరారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోలేని వారు కూడా అధికారులకు వారి సమస్యలపై, పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తర్వాత రోజుల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సభలలో ప్రజల నుండి అనుహ్య స్పందన వస్తుందని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాపాలనకు ప్రత్యేక డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సుమారు రూ.1300కోట్ల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబ పాలనలో కేటీఆర్, హరీష్, కవిత ప్రజల సొమ్మును దోచుకొని దాచుకొని నేడు చిలక పలుకులు పలుకుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతులకు క్షమాపణ చెప్పి బిఆర్ఎస్ నాయకులు ప్రజా క్షేత్రంలోకి రావాలని సవాల్ విసిరారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐటిఐ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు ఈ మండలాన్ని వెనుకకు పడేశారని, మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గొట్టిపర్తి గ్రామం లోనీ కేతిరెడ్డి కాల్వను మరుగున పడేశారని మండిపడుతూ, నేడు ఆ కాల్వ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నుండి రావులపల్లి వరకు అతి త్వరలో రూ.16 కోట్ల రూపాయలతో రోడ్డు వేయనున్నట్లు పేర్కొన్నారు. నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన ఈ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డీసీఎంఎస్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, ఎల్సోజు నరేష్, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, తొ పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు పాలన చేతకాక భౌతిక దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. దొంగ హామీలతో ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని నేటికి ఒక హామీ కూడా అమలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ నేతలు రైతు భరోసా ఎగ్గొట్టారు.పంటలు వేయడం లేదు.. అందుకే భరోసా ఇవ్వడం లేదని రైతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ, బోనస్ అన్ని విషయాల్లో పచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోళ్లలో అన్ని తప్పుడు లెక్కలు చెప్పారని,ఇవ్వాళ నిర్వహించిన గ్రామ సభల్లోనే తేట తెల్లం అయిందని విమర్శించారు. ప్రభుత్వం డొల్లతనం తో దరఖాస్తు లు అన్నింటిని చెత్త బుట్టలో వేశారని అన్నారు.గ్రామ సభల్లో ప్రజల చైతన్యం కనపడింది.అన్ని గ్రామాల్లో ప్రజలు తిరగబడ్డారన్నారు.ప్రభుత్వం పై నిరసనలు మొదలయ్యాయి.ఇన్నాళ్లు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వచ్చారు.ఇక కాంగ్రెస్ నాయకులు తప్పించుకోలేరన్నారు.ప్రజాక్షేతంలో గుణపాఠం తప్పదు.ఆరు గ్యారంటీ లు అన్ని తుంగలో తొక్కారు. హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తే భౌతిక దాడులు చేస్తున్నారు. కావాలని కేటీఆర్ ధర్నాను అడ్డుకున్నారని, కేటీఆర్ పెరు వింటేనే భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.మంత్రులు పోలీసులు కూడా కాంగ్రెస్ కార్యకర్తలలుగా పని చేస్తున్నారు.ఇది మంచి పద్ధతి కాదు.కాంగ్రెస్ ప్రభుత్వం భయపడూతుందని నల్లగొండను అభివృద్ధి చేసింది తామేనని, కాంగ్రెస్ హయంలో నల్లగొండ ఆగం అయిందన్నారు.1500 కోట్లతో నల్గొండను అభివృద్ధి చేసినం.గులాబీ జెండాలను చూసి కోమటిరెడ్డికి భయం వేస్తోంది.కోమటిరెడ్డి ఊళ్లలోకి పోతే తిరుగుబాటు తప్పదన్నారు. ఇంకా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడు.నేను చేసిన అభివృద్ధి పై చర్చకు రా.. చూపిస్తాం అని సవాల్ విసిరారు.ప్రతి గ్రామంలో నిను వేసిన శిలాఫకాలు అభివృద్ధి పనులు కనపడతాయన్నారు.ఏ గ్రామానికి పొదమో పా చర్చ పెడదాం. అభివృద్ధి కనబడుతోంది.కాంగ్రెస్ నాయకుల వల్లనే కరువు ఫ్లోరైడ్ పెరిగిందని ఆరోపించారు.మేము వచ్చి జిల్లా ను సస్యశ్యామలం చేసినం జాగ్రత్త కాంగ్రెస్ నాయకుల్లారా ఖబద్దార్ అతిగా చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపి, సూర్యాపేట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత







(మొదటి పేజీ తరువాయి... )

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులతో నల్లగొండ మున్సిపల్ కార్యాలయనికి చేరుకొని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో నిరసన తెలిపారు. ఇదే క్రమంలో అటుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వారితో ఏమైనా నిరసన తెలపాలి అంటే బయట చేయండి తెలిపారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో కార్యాలయంలోని పలు వస్తువులు ధ్వంసమయ్యాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండలో అధికార పార్టీ ఆగడాలు మితిమీరి పోతున్నాయి. ప్రజా పాలనలో ప్రజాస్వామ్య ఉనికి కనుమరుగవుతుందని విమర్శించారు. ఒక పక్క కేటీఆర్ రైతు ధర్నాకు అనుమతి ఇచ్చినట్టే ఇచ్చి..అధికార పార్టీ ఒత్తిడితో నిరాకరించారని ఆరోపించారు. మరొకపక్క నెలల తరబడి కాంగ్రెస్ ఫ్లెక్సీలు తొలగించని మున్సిపల్ అధికారులు కేవలం బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సలనే ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఫ్లెక్సీల తొలగింపు పై మున్సిపల్ కమిషనర్ ను అడుగడానికి వస్తే అధికార పార్టీ నేతల గుండాలను వెంటవేసుకొని వచ్చి దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఐదేళ్లు ప్రశాంతంగా ఉన్న నల్లగొండను కాంగ్రెస్ పార్టీ నేతలు అశాంతి, అలజడలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు అంటకాగుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఛాంబర్ ఎదుట మా కార్యకర్తలతో ధర్నా చేస్తే కాంగ్రెస్ పార్టీకి అభ్యంతరం ఏమిటో వారికే స్పష్టత లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారని విమర్శించారు.

### దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు...

ఇదే విషయమై నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ .. మాజీ ఎమ్మెల్యే తమ కార్యకర్త మీద తమ మంత్రి మీద అసభ్య పదజాలం చేశారని తెలిపారు. కొంత కూడా పరిణతి లేకుండా మాట్లాడటం సిగ్గు చేటు అని, కార్యకర్తల మీద దాడులు చేస్తే తప్పక ప్రతి దాడి ఉంటుందని తెలిపారు. ఆయన వెంట వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్ లు ఉన్నారు. అలాగే అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడితూ..నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం తప్పక చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఫిర్యాదు చేసిన మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్...

తమ మున్సిపల్ సిబ్బందిపై మాజీ ఎమ్మెల్యే వారి అనుచరులు అసభ్యకరంగా పదజాలం వాడుతూ.. విధులకు ఆటంకం కలిగించారని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేశారు. తమ సిబ్బంది అంత ప్రజా పాలన లో ఉన్నారని, అనుమతి లేకుండా తన ఛాంబర్ లోకి వారు వచ్చారని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# మొదటి రోజు నల్గొండ జిల్లాలో 223 గ్రామ సభలు







(మొదటి పేజీ తరువాయి... )

విక్రమార్కకు వివరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకై నిర్వహించిన గ్రామ సభలపై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మంత్రులు జూపల్లి కృష్ణా రావు, సీతక్క, చీఫ్ సెక్రటరీ ఏ.శాంతి కుమారులు హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ నల్గొండ జిల్లాలో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయని, గ్రామ సభలలో ప్రజాపాలన, ప్రజావాని, కుటుంబ సర్వే సందర్భంగా వచ్చిన దరఖాస్తుల జాబితా చదివామని, ఈ జాబితాలు ఆమోదించిన, మంజూరు చేసిన జాబితాలు కాదని ప్రజలకు స్పష్టం చేసినట్లు తెలిపారు.ఆయా పథకాల కింద కొత్తగా దరఖాస్తులు ఇస్తే తీసుకున్నామని పేర్కొన్నారు. అంతకు ముందు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలలో ఆయా పథకాల కింద లబ్ది కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా మాత్రమే గ్రామ సభలలో చదవాలని, ఈ జాబితాలు మంజూరు చేసిన, ఆమోదించిన లేదా తుది జాబితాలు కాదు అణా విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, గ్రామసభలలో ప్రజా పాలన సేవ కేంద్రాలలో సమర్పించిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొంటామని చెప్పాలన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు, ప్రజాపాలన దరఖాస్తులు, ఈ సేవ ద్వారా వచ్చినవి, గ్రామ సభల్లో సమర్పించినవి, ప్రజా పాలన సేవా కేంద్రాలలో వచ్చిన అన్ని ధరఖాస్తులను క్రోడీకరించి పరిశీలించి అర్హుల జాబితా తయారు చేస్తామని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్సు కు హాజరయ్యారు.

# మొదటిరోజు గ్రామసభలు ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి... )

జిల్లా అధికారులు తో టెలికాన్ఫరేన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, 21వ తేదీన 223 గ్రామసభలు నిర్వహించాల్సి ఉండగా, 223 కు 223 నిర్వహించామని, అలాగే 182 మున్సిపల్ వార్డులు ఉండగా, 21న 48 వార్డు సభలు నిర్వహించాల్సి ఉండగా, 48 కి 48 నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ, వార్డు సబల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని ఆమె తెలిపారు. కొన్నిచోట్ల జాబితాలలో పేర్లు లేవని తమ దృష్టికి వచ్చిందని, అయితే ప్రస్తుతం గ్రామ సభలో చదువుతున్న జాబితాలోని పేర్లు ఇదివరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చదువుతున్నవి మాత్రమేనని స్పష్టం చేశారు. ఇది అనుమతి పొందిన జాబితా కాదన్నారు. ఎవరి పేర్లైనా జాబితాలో రాకపోతే గ్రామ సభలో ఆయా పథకాలకు దరఖాస్తులు ఇస్తే తీసుకొని వాటిని కూడా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రత్యేక అధికారులు, గ్రామసభ బృందాలు గ్రామసభలను ఓపికగా నిర్వహించాలని, ప్రజలకు ఆయా పథకాలపై ఉన్న అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయాలని, బాధ్యతగా పనిచేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులతో పాటు, ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్, తదితరులతో ఆయా పథకాల కింద గ్రామసభల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### రెడ్డిగూడెం గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల

*తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి ):*



అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పేర్కొన్నారు. మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో స్థానిక ఎంపీడీవో సత్యానారాయణ రెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదు లతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రేషన్కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇది ప్రజా పాలన అని రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా 15 ఏళ్ల తర్వాత రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని ఎంతో సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు. 15 ఏళ్లుగా ఎంత మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని వారి కళ నెరవేరినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు నాలుగు పథకాలకు గ్రామ సభల్లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవిలమల్లు యాదవ్, మాజీ సర్పంచ్ బరపటి ఉపేందర్, దుగ్యాల రవీందర్ రావుతో పాటు వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



*తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి ):*

నూతన బస్సు సర్వీస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ కోరారు. సూర్యాపేట, తుంగతుర్తి వయా గొట్టిపర్తి మీదుగా హన్మకొండ వరకు నడపనున్న బస్సు సర్వీసులను మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో హనుమకొండ కు ఈ బస్సు సర్వీసులు ఉండేవని, గత కొన్ని నెలలుగా నిలిచిపోవడంతో ప్రజల అభిష్టం మేరకు మళ్లీ పునరుద్ధరించినట్లు తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట నుండి మద్దిరాల, గుమ్మడవెల్లి, వెంపటి,తుంగతుర్తి వయా నకిరేకల్ హైవే మీదుగా దిల్సుఖ్ నగర్ వరకు బస్సు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు సర్వీస్ లను ప్రజలు వినియోగించుకుంటే మారుమూల ప్రాంతం నుండి సూర్యపేట కు వెళ్లకుండానే అర్వపల్లి మీదుగా హైదరాబాద్ మహా నగరానికి చేరుకోవచ్చని తెలిపారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



*చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి*

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 03,04,09 వ వార్డులల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై వార్డులలో కార్యక్రమాలు నిర్వహించారు. మూడో వార్డు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ కరెంట్ ,రైతు రుణమాఫీ హామీలు అమలు చేసిందని పేర్కొన్నారు. లిస్టులో పేరు రానివారు, ఇంతకుముందు దరఖాస్తు చేయని వారు ఇపుడు చేసుకోవాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి:

### తహసిల్దార్ పి. దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్

*తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి ):*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని తుంగతుర్తి తహసిల్దార్ దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సింగారం తండా, కొత్తగూడెం, రావులపల్లి ఎక్స్ రోడ్ గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలు పై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి నాగుల్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు వంద శాతం అందుతాయని,ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోనీ ప్రజలు ఎన్నికల హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు ఏమైనాయి, రెండు లక్షల రుణమాఫీ కాలేదు, రైతు భరోసా లేదు, తులం బంగారం ఇవ్వలేదు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ వస్తలేదంటూ అధికారులను నిలదీశారు. ప్రజలు వేసిన ప్రశ్నలకు అధికారులు ఓపికతో సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్, ఆర్ఐ రవీందర్ రెడ్డి, ఏపీవో కృష్ణ, ఏపీఎం రాంబాబు, ఆయా గ్రామాల కార్యదర్శులు నర్సింగ్, నాగరాజు, జగదీష్, ఏ ఈ ఓ లు, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత-ఎమ్మెల్యే వేముల వీరేశం



*చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి*

కేతేపల్లి మండలం కేంద్రానికి చెందిన అవ్వారి ఆరోగ్యయ్య అనారోగ్యంతో భాదపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుఉండగా, మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 1,50,000 రూపాయల ఎల్ ఒసిను ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారునికి అందజేశారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



*చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి*



అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు మంగళవారం నకిరేకల్ మండలంలోని నడిగూడెం, ఓగోడ్, నోముల గ్రామలలో మరియు కేతపల్లి మండలంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమెదించుకొనుట కొరకు నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## దరఖాస్తు చేయని వారు నేటి నుండి చేసుకోవాలి- ఎమ్మెల్యే వేముల



*చిట్యాల జనవరి 21 ప్రజా జ్యోతి*

ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 17&18వ వార్డుల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ కరెంట్ ,రైతు రుణమాఫీ లాంటి హామీలు, అమలు చేశామన్నారు.నేటి నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లకు శ్రీకారం చూట్టామని,గడిసిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఇండ్లు , రేషన్ కార్డులు ఎవరికి ఇవ్వలేదని పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం క్రమశిక్షణ ఉన్నటువంటి ప్రభుత్వం. ఇంతకుముందు దరఖాస్తు చేయనివారు నేటి నుండి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, PACS చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు,మున్సిపాలిటీ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన దళిత నేతలు.



**నడిగూడెం, జనవరి 21, ప్రజా జ్యోతి:**

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్ గా ఎన్నికైన నడిగూడెం గ్రామానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుధీర్ ను నడిగూడెం గ్రామానికి చెందిన దళిత నేతలు దాసరి శ్రీనివాస్, కత్తి విజయ్, ఆదిమళ్ల సురేష్ కుమార్ లు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడిగా నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తల కోసం కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేసి గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

## గ్రామ సభలో అధికారులపై ప్రజలు ఆగ్రహం - ఏపి లింగోటం




**నార్కట్ పల్లి జనవరి 21 (ప్రజా జ్యోతి:**

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో గతంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో 150 మంది రేషన్ కార్డుకు దరఖాస్తులు ఇవ్వగా ఈరోజు కేవలం 20 మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించగానే గ్రామ ప్రజలు ఆగ్రహించి గ్రామ సభ పై నిరసన వ్యక్తం చేశారు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్కటి ప్రజల సమక్షంలో ఎంపిక చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షులు కొరివి శంకర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం పథకాల అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కనీసం పేదలకు రేషన్ కార్డు ఇచ్చే స్థాయిలో కూడా ఆలోచన చేస్తలేదని ఈరోజు ఒక పేదవానికి రేషన్ కార్డు ఇవ్వకపోవడం వలన గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం అందిస్తున్న ఎలాంటి సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించబడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆహార భద్రత కింద రేషన్ బియ్యం కూడా పొందలేకపోతున్నారు. కావున వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని మండలంలో దాదాపు 6000 నుండి 8000 వరకు రేషన్ కార్డు ఇవ్వాల్సి ఉండగా కేవలం దాదాపు 1000 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది. అని అదే జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ప్రజలు రేషన్ కార్డుల గురించి మరియు ఇతర పథకాల గురించి నిరసన వ్యక్తం చేస్తున్నారని ఏ ఒక్క గ్రామ సభ కూడా సజావుగా సాగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి రవి పనస ఉపేందర్ బంజారా రాజు బందారపు మహేష్ సాత్విరి గణేష్ గంధముల రాజేష్ దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం





**-వేపాల సింగారం ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**హుజూర్ నగర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)**

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరం, వేపల సింగారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేపల సింగారం గ్రామ సభలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జనవరి 26 నుండి అమలు చేయబోయే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల మంజూరు లాంటి నాలుగు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తెలియజేయడానికి ఈ సభను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అనంతరం నాలుగు పథకాల గురించి ప్రజలకు వివరించారు.

**రైతు భరోసా**

వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా పథకం ద్వారా సేద్యం చేయు ప్రతి ఎకరానికి పెట్టుబడి సహాయానికి 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. వేపాలసింగారం గ్రామం లో సాగు చేయని భూములని 15:12 ఎకరాలు సిబ్బంది సర్వే చేసి గుర్తించటం జరిగిందని అట్టి భూములకి రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

ప్రజాపాలనలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీలకి సంవత్సరానికి రెండు విడతలుగా 12,000 ఆర్థిక సహాయం చేయటానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ పథకం కొరకు మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో నమోదు అయి ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరం లో కనీసం 20 రోజులు పని చేసి భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకి ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని ఈ గ్రామం లో 93 మందిని గుర్తించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**నూతన రేషన్ కార్డులు**

రేషన్ కార్డు లేని వారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న, ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన 648 దరఖాస్తులను సిబ్బంది సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందని ఈ గ్రామ సభ ద్వారా లబ్ధిదారుల జాబితా ను వివరించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లులు**

ఇండ్లు లేని వారు ప్రజాపాలన సభ లో దరఖాస్తులు స్వీకరించటం జరిగిందని ఈ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి గుడిసెలు, రేకులు, పెంకుటిల్లులు, పక్కా ఇల్లులు, కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని గుర్తించి వారిలో అర్హులైన సొంత స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలను 356 మందితో ఒక జాబితా, స్థలం లేని నిరుపేదలను 226 మందితో మరో జాబితాతో ఎంపిక చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కొరకు ప్రకటించిన లబ్ధిదారుల జాబితా లో పేర్లు లేకపోయినా, ఏమైనా అధికారుల తప్పిదాల వల్ల జాబితాలో అర్హులని అనర్హులుగా గుర్తించిన గ్రామ సభలో కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఎంపిడిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవకేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తదుపరి సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. నేడు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో రైతు భరోసా పథకం కొరకు 2 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 136 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు 63 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 134 దరఖాస్తులు వచ్చాయని ఇట్టి దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి తర్వాత అర్హులని గుర్తిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసులు తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, జి పి ప్రత్యేక అధికారి మౌనిక, ఏ పి ఓ శైలజ, సివిల్ సప్లై డి టి నాగేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై నేటికీ స్పష్టత ఇవ్వని ప్రభుత్వం...

**42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి..! - తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, జనవరి 21, (ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా బీసీలు రాజకీయంగా ఎదగాలి అని ఆనాడు ప్రకటించి, అధికారం లోకి వచ్చిన తర్వాత నేటికీ బీసీ రిజర్వేషన్లపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయతీలో, మున్సిపాలిటీ వార్డ్ ఎన్నికలలో పోటీ చేయాలి అనుకుంటున్న బీసీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నా రన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నది బీసీలే, బీసీలు ఓట్లు వేస్తేనే ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చేది ఎన్నికల ముందు ఒకలా అధికారం వచ్చాక మరోలా ప్రభుత్వాలు ఉంటూ బీసీలను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం బిసి రిజర్వేషన్లు 42 శాతం కి పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట బీసీ నాయకులు ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : తహశీల్దార్.



**నడిగూడెం, జనవరి 21, ప్రజా జ్యోతి:**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తహశీల్దార్ సరిత తెలిపారు. మంగళవారం మండలంలోని వల్లాపురం, సిరిపురం, రామాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. రామాపురం గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ అర్హుల జాబితాలలో పేర్లురానివారు అధైర్యపడవద్దని గ్రామసభల ద్వారా దరఖాస్తు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. ఆయా గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయలక్ష్మి, ఏవో దేవ ప్రసాద్, ఏపీఓ శ్రీనివాసరావు, ఏపీఎం రామలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి, మొక్కు లక్ష్మీ వీణ భిక్షపతి, శెట్టి సతీష్, కాసాని వెంకన్న, బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య, కొల్లు నరసింహారావు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తిర్మలాపపురం పంచాయతీలో గ్రామసభ

**ప్రభుత్వ పథకాలపై ప్రజాపాలన కార్యక్రమం**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు చిక్కుముళ్ళు**

**నిలదిస్తున్న ప్రజలు తలలు పట్టుకుంటున్న అధికారులు**

*చింతపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి )*



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథ కాలపై గ్రామాల్లో ఈ నెల 21 నుండి 24 వకరకు గ్రామ సభలు చింతపల్లి మండ లంలోని వివిధ గ్రామాల్లో ప్రారంభం అయ్యాయి.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దృష్టిలో పెట్టుకొని ఈ గ్రామసభలు నిర్వహిస్తు న్నారు.మండలంలోని 34 గ్రామపం చాయతీలకి 9 గ్రామపంచాయతీల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహిం చారు.పలు చోట్ల అధికారులను గ్రామ స్తులు నిలదిశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో మాత్రం గ్రామ సభల్లో తీవ్ర వెతిరేకత నెలకొంది. ఆత్మీయ భరోసా పొందాలి అంటే లబ్ధిదారులకు ఎలాంటి భూమి ఉండ కూడదు కానీ ఈ పథకం భూమి ఉన్న వారికి, లేని వారికీ రావడంతో గ్రామస భలో అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది పేర్లు మాత్రమే లీస్ట్ లో రావడంతో కొందమంది పేర్లు రాకపో వడంతో అధికారులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంది రమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, జాబు కార్డుల,తదితర పథకా లపై ఎంపిక పారదర్శకంగా జరగలే దని పేర్లు రాని లబ్దిదారులు తీవ్ర విమ ర్శలు చేశారు.తీర్మలాపురంగ్రామంలో ప్రజాపాలనాలో దరఖాస్తు చేసుకున్న వారిలో లీస్ట్ లో పేర్లు రాకపోవడంతో అదే గ్రామసభలో మళ్లి దరఖాస్తులు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శులు చైతన్య, నాగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ అబ్బమ్మ,సీనియర్ మేటి జ్యోతి,మాజీ సర్పంచ్ అనిత కొండల్ రావు,గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాలార్ జంగ్ జయంతి వేడుకలు



*నల్గొండ, జనవరి 21 (ప్రజాజ్యోతి)*

ఆల్ మేవా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాలార్ జంగ్ ( మీర్ తురబ్ అలీ ఖాన్) 196వ జయంతి వేడుకలు ఇదారే ఇఖామత్ ఖానా బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ రెవిన్యూ అధికారులు ప్రకాష్, ఖాజా ఫరీద్దీన్, అల్ మేవ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.నజీర్, అసోసియేట్ అధ్యక్షులు ఎం.డి ఆజామ్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ రియాజ్ , సాజిద్,యం.డి పాషాఖాన్, అడ్వకేట్ మసిఉద్దీన్,నాజిరుద్దీన్, ముఖిద్దుల్లా , మెహరాజు ఉల్లా ఖాన్, జఫర్ ఖాన్ పాల్గొన్నారు.

## ఎం ఎన్ సి కంపెనీ లో ఇంటర్న్ షిప్ కు ఎంపికైన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులు



*భువనగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి )*

భువనగిరి పట్టణం లోని జాగృతి డిగ్రీ, అండ్ పీజీ కళాశాల కు చెందిన బి.బి.ఏ లాజి స్టిక్ విద్యార్థులు లాజిస్టిక్స్ కు చెందిన వివిధ ఎం ఎన్ సి కంపెనీలలో ఒక సంవత్సర కాలం పాటు ఇంటర్నషిప్ కు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా జాగృతి విద్యాసంస్థల,చైర్మన్ డా,బొజ్జ సూర్యానారాయణ రెడ్డి మాట్లాడుతూ,గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన బిబిఏ లాజి స్టిక్ కోర్సును మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరిలో గల జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.ఈ కోర్సులో మూడో,సంవత్సరం చదువుతూనే ఇంటర్నషిప్ పూర్తి చేసి,మంచి ఉద్యోగ అవకా శాలు పొందడం జరుగుతుందని వారు తెలిపారు. జాగృతి కళాశాలలో గత రెండు సంవత్సరాల కింద ప్రవేశ పెట్టిన బి బి ఏ,లాజిస్టిక్స్ కోర్సులో అడ్మిషన్ పొందిన,15 మంది విద్యార్థులందరికి ఎం ఎన్సీ లాంటి కార్పొరేట్ కంపెనీలో ఇంటర్నషిప్ చేయ డానికి అవకాశం వచ్చిన సందర్భంగా విద్యార్థులను ఘనంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు. అలాగే తమ కళాశాల విద్యార్థులు విజయవంతంగా ఇంటర్ షిప్ పూర్తి చేసుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షిస్తున్నామని మా కళాశాల తరఫున,విద్యార్థులకు కావాల్సిన అన్ని వనరులు సమకూర్చి వారి ఉజ్వల భవిష్యత్తు కొరకై అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించడం జరు గుతుందని ఇట్టి ఇంటర్నేషిప్ అవకాశం,పొందిన విద్యార్థులు ఇంటర్ షిప్ చేస్తున్న సమయంలో ఆకర్షణీయమైన జీతం కూడా కంపెనీ అందజేస్తుందని తెలిపారు.అదే విధంగా ఇట్టి అవకాశం మహాత్మా గాంధీ,యూనివర్సిటీ పరిధిలో కేవలం జాగృ తిలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అని తెలియజేయడానికి చాలా గర్విస్తు న్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.మణిపాల్ రెడ్డి అకా డమిక్ కోఆర్డినేటర్ నవీన్. లాజిస్టిక్స్ అధ్యాపక బృందం బాలేశ్వర్,వెంకటరమణ శ్రావణి శైలేష్ వీరేందర్ పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం

**-జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్**




*హుజూర్ నగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి):*

ఆటలు ఆడటం వల్ల మానసిక, శారీరక ఉల్లాసాన్ని పొందవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్ళకు నిర్వహించ తలపెట్టిన ఆటల పోటీలను మంగళవారం బార్ అసో సియేషన్ హాల్ నందు న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని వాటిని తేలికగా తీసుకోవాలని కోరారు. క్రీడాకారులు ఓటమితో కృంగిపోయి ఎదుటి పక్షం వారిపై కక్షపూరిత నైజాన్ని పెంపొందించుకోవద్దని ఆయన సూచించారు. న్యాయవాదులతో పాటుగా న్యాయశాఖ సిబ్బంది పోలీసు సిబ్బందిని కూడా ఈ పోటీలలో పాల్గొనేటట్లు చేయడం అభినందనీయమని ఆయన బార్ అసోసియే షన్ సభ్యులను అభినందించారు. తాను కూడా అన్ని ఆటలలో పాల్గొంటానని తెలిపారు. అనంతరం జరిగిన క్యారం పోటీలలో జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్య దర్శి జక్కుల వీరయ్య, క్రీడల కార్యదర్శి గుగులోతు వెంకటేష్ నాయక్, న్యాయవా దులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, రవికుమార్, ఎంఎస్ రాఘవ రావు, మీసాల అంజయ్య, ప్రదీప్తి, సంధ్య, రమణారెడ్డి, నాగేశ్ రాథోడ్, మోహన్, బుడిగ నరేష్, కుక్కడపు నరసింహారావు, వీజీకే మూర్తి, కొట్టు సురేష్, పాలేటి శ్రీని వాసరావు, బాలాజీ నాయక్, మామిడి వెంకయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, అడవి రాముడు, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాపై ఆరోపణలు అవాస్తవం... ఏ విచారణకైనా సిద్ధం

**- అవంతిపురం కార్యదర్శి గాయత్రి**

*మిర్యాలగూడ, జనవరి 21, ( ప్రజాజ్యోతి ):*



తనపై కొందరు పనిగట్టుకుని తప్పుడు ఆరోప ణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని, తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఏ విచారణకైనా సిద్ధమేనని అవంతిపురం పంచాయతీ కార్యదర్శి గాయత్రి అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తను చెప్పిన పనులు చేయ కుండా, అ నుకూలంగా లేనని మాజీ ఎంపీటీసీ భర్త సురేష్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్రాలీ, ట్యాంకర్ రిజిస్ట్రేషన్ కోసం డబ్బులు డ్రా చేశారనటం అవాస్తవమన్నారు. తాను బాధ్యత తీసుకున్న తర్వాత పంచాయితీ పరిధిలో ఎలాంటి వెంచర్ లేఔట్స్ జరగలేద న్నారు. పలు రకాల ధ్రువీకరణ పత్రాలకు డబ్బులు తీసుకున్నాను అనటం కూడా నిరాధారమైన ఆరోపణ అన్నారు. తన ఖాళీ స్థలంలో ఇల్లు ఉన్నట్టుగా రికార్డు ఎక్కించలేదని కోపంతో తనపై సురేష్ పనిగట్టుకొని సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని, అధికారులకు ఫిర్యాదు చేస్తూ తనను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని అన్నారు. ఎలాంటి విచా రణకైనా తాను సిద్ధమేనని అన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన నిర్వహణ

**–అర్హులైన వారి అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరణ**

**–దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశం**

**–వివిధ వార్డు సభలలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**

*హుజూర్ నగర్, జనవరి 21 (ప్రజా జ్యోతి):*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభిం చిన ప్రజా పాలనలో భాగంగా మంగళవారం హుజూర్ నగర్ లో ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు వార్డులలో వార్డు సభలలో హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లు పాల్గొని పరిశీలించారు. అనంతరం అర్హులదగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత పది సంవత్సరాల నుంచి ఇవ్వని రేషన్ కార్డులను, పేద ప్రజలకు ఇవ్వాలని సదుద్దేశంతో ఈ నెల 26నుండి రేషన్ కార్డ్ తో సహా ఇతర పథకాలకు శ్రీకారం చుట్ట నున్నారని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అర్హుల జాబితా, నూతన రేషన్ కార్డులు వంటి వాటిని జారీ చేయడానికి అర్హులైన వారి అందరి దగ్గర నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, రైతుబంధు నుండి అనర్హుల జాబితాను వార్డుల వారీగా విడుదల చేయడం జరిగిందని, ఎవరైనా లబ్ధిదారులు ఉంటే మరల అప్లై చేసుకోవచ్చని, దరఖాస్తు చేయని వారు ఉంటే మరల దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఈ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నామని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు లబ్ధిదారి జాబితాను విడుదల చేయడం జరిగిందని, ఎవరి పేరు ఆయన రాని యెడల వారు కూడా మరల అప్లై చేసుకోవచ్చు అని వారు తెలియజేశారు. 21 నుండి 24 వరకు కూడా అందుబా టులో లేని వారికి కూడా స్థానిక మున్సిపాలిటీలో హెల్ప్ డేస్ ఏర్పాటు చేసి ఆ తర్వాత కూడా దరఖాస్తులు స్వీకరించనున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సులువ చంద్రశేఖర్, పగిడి నాగేంద్రబాబు, కడియాల రామకృష్ణ, వార్డు అధ్యక్షులు, వ్యవ సాయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదం**

**సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్**



*కోదాడ టౌన్, జనవరి 21 (ప్రజా జ్యోతి ):*

ఒత్తిడి నుంచి బయటపడేందుకు,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తితో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం, స్నేహభావం పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఒత్తిడి నుంచి బయటపడేందుకు న్యాయవాదులు, సిబ్బంది క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే.మూర్తి, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి,ఉపాధ్యక్షులు గట్ల. నరసింహారావు,జనరల్ సెక్రటరీ చింతకుంట్ల.రామిరెడ్డి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలివేరు వెంకటేశ్వర్లు, గేమ్స్ సెక్రటరీ హేమలత, బాదే దుర్గ, దొడ్డ శ్రీధర్, ఈదుల కృష్ణయ్య, ఎండి రియాజ్, కోదండపాణి, మల్లికార్జునరావు, ఎండి నసీర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత రుణమాఫీ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం**

**రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి**



*కోదాడ టౌన్, జనవరి 21 (ప్రజా జ్యోతి ):*

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం అర్హులైన రైతులకు నాలుగో విడత రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతుల పక్షాన వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పిఏసిఎస్ పరిధిలోని 154 మంది రైతులు తీసుకున్న 92 లక్షలు మాఫీ చేసిన సందర్భంగా ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. రెండు లక్షల పైన తీసుకున్న రుణాలు ఇంకా అనేక కారణాల చేత మిగిలి ఉన్న రైతుల రుణాలు కూడా త్వరలోనే మాఫీ అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరి రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

## ప్రజాపాలన ను సద్వినియోగం చేసుకోవాలి

**--ఎమ్మెల్యే వేముల వీరేశం**



*నకిరేకల్ జనవరి 21 (ప్రజా జ్యోతి )*

ప్రజాపాలన లో భాగంగా పట్టంలో నిర్వహిస్తున్న వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 8,9, 17,18వ వార్డుల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్ సిలిండర్, 200 యునిట్ల ఉచిత కరెంట్ ,రైతు రుణమాఫీ లాంటి హామీలు, అమలు చేశాని తెలిపారు.నేటి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లకు శ్రీకారం చూట్టామని తెలిపారు.గడిసిన టిఆర్ఎస్ 10 సం.,ల పాలనలో ఎవ్వరికి ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఇండ్ల విషయంలో తాను స్వయంగా పరిశీలించి అర్హత ఉన్న వారికి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, గాజుల సుకన్య, పన్నాల పావని, శ్రీనివాస్, గర్షకోటి సైదులు, మట్టిపల్లి వీరు, కవిత, నాయకులు లింగాల వెంకన్న, గుణగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ పనులను పూర్తి చేయాలి.



*హాలియా, జనవరి 21 (ప్రజా జ్యోతి ):*

హాలియా పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న బంజారా భవన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నియోజకవర్గ బంజారా సంఘం నాయకులు సంబంధిత కాంట్రాక్టర్ ను కోరారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్మాణంలో ఉన్న బంజారా భవనానికి విచ్చేసి జరుగుతున్న పనులను పరిశీలించారు.అనంతరం గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 లోపు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను కోరారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ప్రధాన కార్యదర్శి భగవాన్ నాయక్,పాండు నాయక్, సోషల్ వెల్ఫేర్ డి ఈ సత్యనాదం, కాంట్రాక్టర్ ఎన్ఎస్ గోరసి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజా పాలన -గ్రామ సభలు

**ఈరపాక నర్సింహ కౌన్సిలర్**



*భువనగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి )*

ప్రజా సమస్యలు పరిష్కరించడం,కోసమే ప్రజా పాలన గ్రామసభలు అని నేడు జరిగిన గ్రామ సభలను ఉద్దేశించి,26 వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ అన్నారు.మంగళవారం 26 వ,వార్డులో గ్రామ సభ నిర్వహించడంతో ప్రజా పాలనలో,దరఖాస్తు చేసుకున్న పేదలకు న్యాయం జరిగిందని రేషన్,కార్డులు లేని వారు గత,10 సంవత్స రాలుగా బి ఆర్ ఎస్,ప్రభుత్వం కనీసం ప్రజలను పట్టించు కున్న పాపాన పోలేదని,ప్రశ్నిస్తే పోలీస్ కేసులు పెట్టారని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం రాగానే పేదలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు,గ్యాస్ సబ్సిడీ తదితర పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా ఉండి అందించామని అన్నారు.ఒక వేళ సంక్షేమ పథకాలు రానివారు,మరల దరఖాస్తు చేసుకోవాలని వారికి కూడా త్వరలోనే ఈ పథకాలు అందిస్తామని అన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

**--నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



*నకిరేకల్, జనవరి 21 (ప్రజాజ్యోతి )*

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్ మండలంలోని నడిగూడెం, ఓగోడ్, నోముల గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు కోసం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.గ్రామసభలో ఆమోదించి అర్హత కలిగిన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా కే బోల్" కార్యక్రమం సీజన్ 5కి సంబంధించిన కరపత్రం విడుదల



*నార్కట్ పల్లి జనవరి 21 (ప్రజా జ్యోతి ):*

నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "యంగ్ ఇండియా కే బోల్ "కార్యక్రమం సీజన్ 5 కి సంబంధించిన కరపత్రాన్ని నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్ తో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు విజయ్, ప్రదీప్, మేడి రమేష్, మేడబోయిన అభి, మేడి మనోజ్ కుమార్, శివశంకర్, సతీష్, రియాజ్ , చల్ల ఉదయ్, పవన్ పాల్గొన్నారు.

## నాంపల్లిలో గ్రామసభ నిర్వహణ

**చివరి నిమిషంలో గందరగోళంగా మారిన గ్రామసభ**

**అర్హత కలిగిన వాళ్ళ పేర్లు లిస్టులో లేదని ఆరోపణ**

*నాంపల్లి, జనవరి,21 (ప్రజా జ్యోతి ):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో పలు గ్రామాల్లో,నాంపల్లి పట్టణ కేంద్రంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో గ్రామసభ నిర్వహించినారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా ఆమోదించుకొనుట కొరకు సభను నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి, తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన వివరాల పేర్లను గ్రామసభలో వెల్లడించారు. అనంతరం పలువురు స్థానికులు మాట్లాడారు. ఏ ఆధారం లేని అర్హత కలిగి ఉన్నప్పటికీ కొంతమందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు లిస్టులో పేరు రాలేదని మండిపడ్డారు. అధికారులు నిర్వహించిన సర్వే పకడ్బందీగా లేనందువల్లే ఇలా జరిగిందన్నారు. చివరి నిమిషంలో గందరగోళంగా మారిన గ్రామసభ. అర్హత కలిగిన వారి పేరు లిస్టులో లేదని ఆరోపించారు. లిస్టులో పేరు రాని వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని, చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని అధికారులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి వెంకటేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి సంజీవరెడ్డి రాజు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# కాల్వపల్లి గ్రామంలో గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల

రాజాపేట, జనవరి 21 (ప్రజా జ్యోతి)



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,ఆర్డీవో కృష్ణా రెడ్డి ,డిఆర్ డివో నాగిరెడ్డి లతో పాటు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డులజారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40లక్షలమందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. ప్రజా ప్రభుత్వంలో గత పాలకులు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయయోగ్యమైనఅన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి ఈ జనవరి 26కు కొంతమందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500కే ఇస్తున్నామన్నారు.ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో శ్రీమతిసోనియాగాంధీరాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.. టీం లీడర్ దామోదర్ తదితరులున్నారు. ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో లక్ష్మక్క పెళ్లి బూరుగుపల్లి రేణిగుంట దూది వెంకటాపురం కొత్తజాల గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరగగా ఆవుల కిషన్, నాగవేణి,పద్మజ, సంతోషినిర్మల,చందా రమేష్ టీంలీడర్లుగా వ్యవహరించారు.

## అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి



భువనగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని రాం నగర్ లో నిర్వహిస్తున్న అర్బన్ 2సెక్టర్,అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన స్త్రీ,శిశు సంక్షేమ వయో వృద్ధుల శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి నర్సింహా రావుఈ సందర్భంగా అంగన్వాడీ రికార్డులను, మరియు,గుడ్లు,బాలామృతం యొక్క నాణ్యతను ప్రమాణాలనుపరిశీలించారు.అనంతరంఆయనమాట్లాడుతూవిద్యార్థులకునాణ్యమైన భోజనం అందించాలని కాలం చెల్లిన పదార్థాలను ఉపయోగించకూడదని అన్నారు.ప్రతి రోజు అంగన్వాడీ కి వచ్చే చిన్నారులకు,బాలింతలకు పౌష్టిక ఆహారం,అందించాలని, అన్నారు.అదే విధంగా చిన్నారులకు చదువుతో పాటు,ఆట పాటలతో ఉత్తేజ పరచాలని కోరారు. చిన్నారులకు అందించే బాలామృతం,గుడ్లు,కుర్కురే ఇతర,పదార్థాలను ఖచ్చితంగా తనిఖీ చేసి అందిం చాలని అన్నారు.అలాగే అంగన్వాడీ సెంటర్ లో వచ్చే చిన్నారుల పట్ల శ్రద్ధ వహించాలని,ఏదైనా జరిగితే ఉపేక్షించేది లేదని కాలం చెల్లిన పదార్థాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం




తుర్కపల్లి మండలం, జనవరి 21 (ప్రజా జ్యోతి)

నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్,మండల తహసిల్దార్ దేశ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి లు గ్రామ సభలో పాల్గొన్నారు.మండలంలోని వేల్పుపల్లి,కోనాపూర్,పెద్దతండ,ఐద్దూ తండా,గొల్లగూడెం,వీరారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన ప్రతి లబ్దిదారులనుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు, అధికారులు పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలి..



హాలియా, జనవరి21(ప్రజా జ్యోతి)

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు రైతు భరోసా వంటి పథకాల్లో లబ్ది పొందేందుకు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి కోరారు.వార్డు సభల్లో భాగంగా మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని ఒకటి ఐదు తొమ్మిదవ వార్డులలో వార్డు సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న పథకాలలో ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.లబ్దిదారులు ప్రస్తుతం నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, కాకునూరి నారాయణ,కౌన్సిలర్ లు నల్లబోతు వెంకటయ్య,తక్కెళ్ళపల్లి ఎల్లమ్మ,చాపల సైదులు ఆయా వార్డుల అధికారులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్



తుర్కపల్లి మండలం,జనవరి 21 (ప్రజా జ్యోతి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సోమవారం స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై తక్యుద్దీన్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కేష్టయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రాబోవు కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువులతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అవసరమని అన్నారు. క్రీడలు నిర్వహించడం పట్ల యాజమాన్యాన్ని అభినందించారు.ఐదు పాఠశాలల విద్యార్థులు కోకో, కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుంధతి విద్యాలయాల అధినేత దశరథ గౌడ్ ,డైరెక్టర్ ప్రతిమ, అరుంధతి స్కూల్ కీసర ప్రిన్సిపల్ ప్రసన్న, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ నకినాల వెంకటప్రసాద్, మాంటిసోరి స్కూల్ రాజపేట ప్రిన్సిపల్ లలితాదేవి ,ఉపాధ్యాయ బృందం, పిఈటీల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్స్ పంపిణీ



నార్కట్ పల్లి జనవరి 21 (ప్రజా జ్యోతి ):

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతికి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి గురుకులం ఎంట్రన్స్ కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మేడే హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునిగా మారి గణితాన్ని బోధించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

రాజాపేట, జనవరి 21 (ప్రజా జ్యోతి)



రాజపేట మండలం నమిలె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం గణితాన్నిబోధించిన జిల్లాకలెక్టర్ గంటసేపు ఉపాధ్యాయునిగా మారారు.ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో ఉపాధ్యాయులకు సుమారు గంటపాటు గణిత మాస్టారుగా లెక్కలు చెప్పారు.విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల క్రమశిక్షణ,సమాధానాలు చెప్పడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పరీక్షల దగ్గర పడుతున్న సందర్భంగా విద్యార్థులు ఇప్పటి నుంచే చదవాలని నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఇతర వివరాలు అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

నకిరేకల్ జనవరి 21 (ప్రజా జ్యోతి)

డాక్టర్ రాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ (మంజుల హాస్పిటల్) నందు యశోద హాస్పిటల్ మలక్ పేట వారి సహకారంతో నేడు ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రఘునందన్ డాక్టర్ మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రారంభకులుగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరవుతున్నట్లు తెలిపారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా పాలన -గ్రామసభలు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కోసమే

## ముఖ్యఅతిథి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

*అడ్డగూడూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి)*

అడ్డగూడూర్ మండల పరిధిలో చిన్నపడిశాల, బొడ్డుగూడెం, చిర్రగూడూర్, మానాయికుంట, గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా మరియు ఇందిరమ్మ ఇల్లు పథకాల అమలు కొరకు జరిగిన గ్రామ సభలు నిర్వహించారు మానాయికుంట గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామ సభలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడం కోసమేనని అన్ని పథకాలు ప్రతి ఒక్క పేద అర్హత కలిగిన అందరికీఅందుతాయని, లిస్టులో పేరు రాలేదని చింతించకుండా వాళ్ళు మరల దరఖాస్తులు చేసుకోవచ్చని అని తెలియజేశారు ,ప్రత్యేక గ్రామసభలు ద్వారా అర్హులందరూ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టినపథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్క పేద బిడ్డకి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాల గ్యారెంటీ తప్పకుండా అమలు చేసి తీరుతామని అని అన్నారు, ప్రతి రైతుకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు మానాయికుంట అంటేనే మహనీయుల కుంట అన్నారు ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూర్ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ ఎంపీడీవో శంకరయ్య మరియు ఎమ్మార్వో శేషగిరిరావు ప్రభుత్వ అధికారులు మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



*నాగారం జనవరి 21 ప్రజా జ్యోతి.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇంద్రమ్మ ఇళ్లకు దరఖాస్తులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ కే అశోక్ అన్నారు. మండల పరిధిలోని పేరబోయినగూడెం, నర్సింహుల గూడెం, మామిడిపల్లి, శాంతినగర్ ,గ్రామంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలో అర్హుల జాబితా ఆమోదంతో పాటు నూతనంగా ఆయా పథకాల కోసం దరఖాస్తు స్వీకరించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు నూతనంగా 53 దరఖాస్తులు, రైతు భరోసా 4, న్యూ రేషన్ కార్డ్స్ 41, ఇందిరమ్మ ఇల్లు 32, మొత్తం 130 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే. మారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్, ఎస్సై అవిలయ్య, డిటి షాహిని బేగం, ఎంపీఎస్ఓ రమేష్, ఏపీఎం శోభారాణి, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల అరెస్ట్ ను ఖండిస్తూ నిరసన



*నాంపల్లి, జనవరి, 21 (ప్రజా జ్యోతి ):*

నల్లగొండలోని మునిషిపల్ కమిషనర్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి, నల్లగొండ నుంచి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.తనతో పాటుగా మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గోపి ఉన్నారు.అరెస్టు ను నిరసిస్తూ నాంపల్లి పోలీసు స్టేషన్ కు చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, ఫైళ్ళ శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బిఆర్ఎస్ నాయకులు , మాజీ సర్పంచ్ లు సపావత్ సర్దార్ నాయక్, జల్లెల సైదులు, నాయకులు కిరణ్,జగన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

*నకిరేకల్, జనవరి 21 (ప్రజా జ్యోతి )*



పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ వద్ద ఐక్యతా సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పజ్జూరు ఉపేంద్ర మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లక్ష్యంగా పిఓడబ్ల్యు ఏర్పడిందని, ఆనాటి నుండి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సైతం మహిళలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు మహిళలపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. మనువాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ స్త్రీని మరింత అనుగదొక్కడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. మహిళలు తమ హక్కుల,జీవిత పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. 2013లో పిఓడబ్ల్యూ నుండి వేరుపడినటువంటి వారు ఈనెల 24న మంచిర్యాలలో తిరిగి పిఓడబ్ల్యులో విలీనం కానున్నట్లు తెలిపారు. దీనికి పెద్ద ఎత్తున మహిళల సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు మామిడోజు నాగమణి, వరంమ్మ, సూర్యకల, ప్రభావతి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వుతో రాజపేట మండల రైతు జేఏసీ నిరసన

*రాజా పేట, జనవరి 21 (ప్రజా జ్యోతి )*

రాజపేట మండలంలోని రైతులు జేఏసీ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకొని నాలుగో రోజు మంగళవారం చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ రాజపేట మండలానికి 15 ప్యాకేజీ ద్వారా నీళ్లు చెరువులని నింపాలని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజపేట మండలం రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ తాగు జలాలు అందే వరకు రైతు ఉద్యమం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ల బీరప్ప చలమల్లపల్లి లక్ష్మణ్ మోతే మల్లయ్య మోతే మహేష్ వాన రాశి ఆంజనేయులు వానరాశి యాదగిరి ఎర్రగోగుల వినోదు కూతురు లింగం లింగాల పెద్దలు లింగాల సైదా రాములు పంది రాజు కుమ్మరి శ్రీను చింతల దేవదాసు కాకల్ల కమలాకరు ఎర్రవోకుల మల్లయ్య కాగల మల్లేశం నాగపురి పుల్లయ్య గుమ్మడి మల్లేశం అనేకమంది రైతులు పాల్గొని నిరసన వ్యక్తం చేసారు. మొల్ల గూడెం గ్రామంలో.... కాలేశ్వరం 15 ప్యాకేజీ ద్వారా మల్ల చెరువుకు నీరు అందించాలని గ్రామ పోరాటం చేసారు. కాలేశ్వరం నీళ్లు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. రాజపేట మండలంలోని మల్లగూడెం గ్రామంలో ఉన్న మళ్లచెరువు ద్వారా పాముకుంట వెంకటాద్రి చెరువు రాజపేట గోపాల్ చెరువు రాజపేట కొత్తచెరువు నమిలే దూది వెంకటాపురం వరకు గొలుసుకట్టు చెరువులను నింపడానికి అవకాశం ఉన్నదన్నారు. సింగారం జాలచెరువు కురారం పారుపల్లి బూరుపెల్లి గ్రామాల చెరువులో నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మళ్లచెరువుకు నీళ్లు ఇస్తే గొలుసుకట్టుగా ఎన్నో గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటదని,వెంటనే స్పందించి ఎడారిగా ఉన్న గ్రామాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడుగు రాజు జన్నెపల్లి రవీందర్ రెడ్డి రెడ్డబోయిన రాజు బాలరాజు రెడ్డి గౌడుగు లచ్చయ్య మోర చంద్రయ్య రామచంద్రం బాలరాజు సుధాకర్ పెద్ద కిష్టయ్య రాజు ఐలయ్య రవి రామచంద్రం కనకయ్య మొలకల రవి రైతులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఆర్డీఓ కృష్ణ రెడ్డి



*భువనగిరి, జనవరి 21 (ప్రజాజ్యోతి )*

భువనగిరి పట్టణం లోని 8వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమం లో పాల్గొన్న భువనగిరి డివిజనల్ అధికారి కృష్ణ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుం దన్నారు.అర్హులను గుర్తిం చేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలనచేయడం జరిగిందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూములకు పెట్టుబడి సాయం కింద 12 వేల రూపాయలు అందిస్తుంది అన్నారు.సాగుభూమి లేని వ్యవసాయం కూలీ కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ,భరోసా కింద ఒక్కో విడత,ఆరు వేల రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల,రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలు,అనుగుణంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించామన్నారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలు అందరి సమక్షంలో చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి,మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి,నాయకులు బర్రె జహంగీర్,కూర శివ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయ గేటుకు తాళం



*నకిరేకల్ జనవరి 21 (ప్రజా జ్యోతి )*

మండలంలోని మోదిని గూడెం గ్రామంలో ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయ గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై నిర్వహించే గ్రామ సభకు ప్రజలు రాకుండా గ్రామపంచాయతీ గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా గ్రామానికి రోడ్డు లేకపోవడం, గత ఏడాది టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నేటికీ పనులు ప్రారంభించకపోవడంతో అసహనానికి గురైన ప్రజలు గ్రామసభలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామసభ కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పగడాల సైదులు, మాజీ ఎంపీటీసీ దాసరి వీరార్జున్ రెడ్డి, నాయకులు బీరవోలు శేఖర్ రెడ్డి, చెట్టుపల్లి భాస్కర్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 23న కలెక్టరేట్ లముందు నిరసనలు జయప్రదం చేయండి

*నల్గొండ, జనవరి 21 (ప్రజా జ్యోతి )*

చేనేత పవర్ లూమ్ కార్మికుల వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ఈ నెల 23నుండి 31వరకురాష్ట్రవ్యాప్తంగాఅన్నిజిల్లాకలెక్టరేట్లముందునిరసనలనుజయప్రదం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత పవర్లు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 23 నుండి 31 వరకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమాలలో భాగంగా జనవరి 23న నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం చేనేత బోర్డు ఏర్పాటు చేసి బడ్జెట్లో 1000 కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు.పవర్లూమ్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ పవర్లూమ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలని, కార్మికుడిని యజమానిగా చేసే వర్కర్ టు ఓనర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, చేనేత, పవర్ లూమ్ కార్మికుడికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి సహాయం అందించాలని, ఇల్లు లేని చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ పథకాన్ని పునరుద్ధరించాలని, చేనేత సహకార సంఘాల్లో నిల్వ ఉన్న చేనేత



వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లక్ష రూపాయలు వరకు చేనేత, పవర్ లూమ్ కార్మికులకు రుణమాఫీ చేయాలని, అర్హులైన కార్మికులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఈ ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జరిగే పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అధ్యక్షులు గంజి నాగరాజు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, నాయకులు కర్నాటి శ్రీరంగం, సురపల్లి భద్రయ్య, రాపోలు వెంకన్న, గడ్డం దశరథ, పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

**--సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

*నల్గొండ, జనవరి 21 (ప్రజా జ్యోతి )*

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్రప్రభుత్వం రూ 18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు ఉధృత పోరాటాలకు సిద్ధమవుతారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పది కిలోమీటర్ల పాదయాత్రను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఐటియు నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నత అధికారులకు ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. అందుకోసమే పోరాటాన్ని చేస్తున్నామని అన్నారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించుకుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి




వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యండి. సలీమ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మల్లు గౌతమ్ రెడ్డి, చింతపల్లి బయన్న, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, జిల్లా నాయకులు పెంజెర్ల సైదులు, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, భీమ గాని గణేష్, ఆదిమల్ల సుధీర్, వరికుప్పల ముత్యాలు, ధనుంజయ్, ఎల్లయ్య, రవీందర్, ఆశ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరమేశ్వరి, వెంకటమ్మ, టీ. పార్వతమ్మ, టీ. కల్పన, బి. మల్లేశ్వరి, కే.స్వర్ణ, ఎర్ర సౌజన్య, ఎస్.విజయ కుమారి, పి.ప్రేమలత, పి.రాధ, చింత వజ్రమ్మ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు

**ఇప్పటికే 100 మందికి ఆపరేషన్లు త్వరలో మరో 400 మందికి**

**ఆస్పత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

**మునుగోడు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

*సంస్థాన్నారాయణపురం, జనవరి 21, (ప్రజాజ్యోతి ):*

మునుగోడు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మునుగోడు మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. అందులో 500 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు సూచించారు. వారి సూచన మేరకు హైదరాబాదులోని శంకర కంటి ఆస్పత్రి లో వందమందికి కంటే ఆపరేషన్లు చేశారు. వారిని మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. వారికి ఉచిత భోజన సదుపాయం అందజేశారు. వారి బాగోగులను తెలుసుకుని మాట్లాడారు. ఆపరేషన్లు చేయించుకున్న వారు సంతోషంగా మాట్లాడడంతో ఎమ్మెల్యే సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారందరికీ ఉచితంగా ఆపరేషన్లు చేయించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా 500 మందికి ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. విడతల వారీగా నియోజకవర్గం మొత్తంలో ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లుగా ప్రకటించారు.





# అర్హత కలిగిన ప్రతి లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలి

**ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్**



*మఠంపల్లి జనవరి21 ప్రజా జ్యోతి*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వంటి పథకాల్లో లబ్ధి పొందేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మఠంపల్లి ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. మండలంలో మొత్తం 29 గ్రామ పంచాయతీలు ఉండగా మంగళవారం 8 గ్రామ పంచాయతీలలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో ఇప్పటికే జాబితాలో పేర్లు రాని వారందరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, కార్యదర్శి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభయాంజనేయుడికి... అరకిలో వెండి సమర్పణ



*మిర్యాలగూడ, జనవరి 21, (ప్రజాజ్యోతి ):*

మిర్యాలగూడ పట్టణంలో వై జంక్షన్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మితమవు తున్న అభయాంజనేయ స్వామి దేవాలయానికి మంగళవారం పడగంటి అశ్విన్ కుమార్ అరకిలో వెండిని విరాళంగా సమర్పించారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న ఈ దేవాలయంలో 54 అడుగుల ఎత్తైన ఆంజనేయ స్వామి విగ్రహం రూపు దాల్చుకుంటుంది. ఈ నిర్మాణం పూర్తయితే మిర్యాలగూడ పట్టణానికి ఎంతో శోభను తీసుకురానుంది. ఈ కార్యక్రమంలో శాస్త్రి, గొంగటి సైదిరెడ్డి, కోలా నాగరాజు, బంటు వంశీ, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**బీజేవైఎం రాష్ట్ర నాయకులు.. సంకినేని వరుణ్ రావు**

*తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి ):*



క్రీడలలో గెలుపోటములు సహజమని బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో సంకినేని కమలమ్మ, రామారావు గార్ల స్మారకార్థం రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలు నిర్వహించడం వల్ల క్రీడాకారులలో స్నేహభావంతో పాటు దేహదారుద్యాన్ని పెంపొందించడంలో ఉపయోగపడతాయన్నారు. క్రీడలలో ఓడిన వారు నిరాశకు గురికా వద్దన్నారు. ఈ మేరకు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన క్రికెట్ రూ.30000 నగదు షీల్డ్ ను, ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకి రూ.20000 నగదు మరియు షీల్డ్, తృతీయ బహుమతి సాధించిన సూర్యాపేట జట్టికి రూ.10000 నగదు మరియి ఫీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యాదర్శి మల్లెపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, నాయకులు సాయికృష్ణ, వెంకన్న, నవీన్, రావణ్, మహేష్, అనిల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ప్రజా పాలన దరఖాస్తుల పండుగ వాతావరణం



అనంతగిరి జనవరి 21 (ప్రజా జ్యోతి)

పల్లెల్లో ప్రజాపాలన దరఖాస్తులను మంగళవారం నుండి 24 వరకు దరఖాస్తులు స్వీకరణ చేస్తామని అధికారులు ప్రకటించడంతో నగరాలు పట్టణాల్లో నివసించే గ్రామ ప్రజలు గ్రామాల బాట పట్టారు. వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజలు గ్రామాలకు రావడంతో గ్రామంలో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొన్నది. దీంతో అనంతగిరి ఖానాపురం వెంకటాపురం పాత గోల్ తండా త్రిపురవరం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తుదారులు బారులు తీరారు.గ్రామంలో కాంగ్రెస్ నాయకులు వారికి అండగా నిలిచి శ్రద్ధతో దరఖాస్తులు పెట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్క పథకాన్ని నేరవేర్చుతూ వస్తుందని ప్రజలు అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన వివాహం జరిగిన వారికి నూతన రేషన్ కార్డులు లేకపోవడంతో దరఖాస్తులు ప్రజలు ఉత్సాహంగా అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నూతన రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులు పడ్డామని ప్రభుత్వం నుంచి వచ్చే ప్రభుత్వ పథకాలను కూడా కోల్పోయాం అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకాన్ని నెరవేర్చడం సంతోషదాయకం అని లబ్ధిదారులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వాసు దేగ కొండయ్య ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలు

**– గ్రామ పంచాయతీలకు బారులు తిరిన దరఖాస్తుదారులు**



చౌటుప్పల్ జనవరి 21 (ప్రజా జ్యోతి)

చౌటుప్పల్ మండలంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆవరణలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని 26 గ్రామ పంచాయతీలకు గాను మొదటిరోజు ఆరు గ్రామపంచాయతీ లు ఎల్లంబావి, కైతపురం, ఏనగంటి తండ, కాట్రేవ్, కుంట్లగూడెం, చింతల గూడెం గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక వివరాలు అధికారులు ప్రజలకు తెలియజేశారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించారు. 9 గంటల నుండి గ్రామ సభల వద్దకు దరఖాస్తుదారులు బారులుతీరారు. ఎల్లంబావి గ్రామ సభలో ఎంపీడీఓ సందీప్ కుమార్,కైతపురం గ్రామ సభలో అంజిరెడ్డి,కాట్రేవ్ గ్రామ సభలో ఎస్. శేఖర్,ఎనగంటి తండ గ్రామ సభలో సిహెచ్. శ్రీనివాస్, చింతలగూడెం గ్రామసభలో సిద్ధార్థ కుమార్, కుంట్ల గూడెం గ్రామసభలో పృథ్వీరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, బత్తుల శ్రీహరి, కంది భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, పాలాది బిక్షపతి,గంజికృష్ణ,తూర్పునూరి లింగస్వామి,కంది రవికాంత్ రెడ్డి, బడుగు అశోక్,అనబత్తుల సంధ్య ఉపేందర్,దోనూరి కరుణ జైపాల్ రెడ్డి,గట్టు సాయి, బాలం పవన్, వనం రఘువేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 12 గ్రామాల్లో ముగిసిన గ్రామ సభలు

**– 4 పథకాలకు 1371 దరఖాస్తు లు – తహసీల్దార్ హరిబాబు**




మిర్యాలగూడ, జనవరి 21, ( ప్రజాజ్యోతి ):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న మంగళవారం మొదటి రోజు మండలంలోని 12 గ్రామపంచాయతీలో పూర్తి చేసినట్లు తహసిల్దార్ హరిబాబు తెలిపారు. మండలంలోని తడకమళ్ళ, లావుడి తండ, ఆలగడప, బల్లు నాయక్ తండ, అన్నారం, సీత్యా తండా, దొండవారిగూడెం, జప్తి వీరప్పగూడెం, ఐలాపురం, జాలుబాయి తండా, ధీరావత్ తండా, గుంట కింది తండా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. తడకమళ్ళ గ్రామసభలో తహసిల్దార్ హరిబాబు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. నూతన రేషన్ కార్డుల కోసం 591, ఇందిరమ్మ ఇళ్ల కోసం 355, ఆత్మీయ భరోసా కోసం 414, రైతు భరోసా కోసం 11 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రోజుకు 12 గ్రామాల చొప్పున అన్ని గ్రామాలలో ఈనెల 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అడ్డగూడూరు ఎస్ ఐ నాగరాజు చేతుల మీదుగా చలో ఓరుగల్లు డీజేఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్ర ఆవిష్కరణ



అడ్డగూడూరు జనవరి 21 (ప్రజా జ్యోతి)

జనవరి 24న జరిగే డి.జే.ఎఫ్ రాష్ట్ర మహాసభ జాతీయ అధ్యక్షుడు మాసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అడ్డగూడూరు మండల అధ్యక్షులు కడియం.రవివర్మ ఆధ్వర్యంలో జనవరి 24న ఓరుగల్లులో జరిగే డీ.జే.ఎఫ్ రాష్ట్ర మహాసభ కరపత్రంను అడ్డగూడూర్ ఎస్సై నాగరాజు ట్రైనింగ్ ఎస్ఐ రవి,చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే వాళ్లే జర్నలిస్టులు అని అన్నారు.ప్రభుత్వంచే ఎలాంటి జీతభత్యాలు ఆశించకుండా పని చేసే జర్నలిస్టు అని ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్ట్ లేనని అన్నారు. డిజేఎఫ్ మండల అధ్యక్షులు కడియం రవి మాట్లాడుతూ అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటి చెప్పుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన ప్రగతిశీల పాత్రికేయ ఐక్య కూటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ పనిచేసే చిన్న,పెద్ద పత్రికలతో పాటు యూట్యూబ్ న్యూస్ ఛానల్ డిజిటల్ వెబ్ మీడియాతో పాటు అన్ని రకాల మీడియాలో పనిచేసే అక్షర సైనికులు అందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆశయంతో డీ జే ఎఫ్ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల (డి.జే.ఎఫ్)కమిటీ సభ్యులు పనుమటి సైదులు(న్యూస్ ఇండియా)బాలెంల కళ్యాణి దుర్గయ్య(ప్రజా సాక్షి)చింత సుధాకర్(ప్రజా జ్యోతి)బాలెంల పరశురాములు(సత్యనిష్ట) నీర్మాల సందీప్(ప్రజా కలం )నీర్మాల వెంకటేశ్వర్లు(ప్రజా వాయిస్)మందుల నరసింహ పాల్గొన్నారు.

## త్రిపురవరం ప్రాథమిక సహకార సంఘాన్ని పునర్ధరించాలి...

అనంతగిరి జనవరి 21 (ప్రజా జ్యోతి)




త్రిపురవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పునర్ధరించాలని రైతు సోదరులు అన్నారు. గతంలో త్రిపురవరం సహకార సంఘం ఉండగా రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగిందని చెప్పారు. అన్ని వసతులతో కూడుకున్న భవనాలు సదుపాయాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 349టి హెచ్ ఉన్నప్పటికీ నడిగూడెం సహకార సంఘంలో కలపడం వల్ల రైతులకు మేలు జరిగే విధంగా లేదని చెప్పారు. త్రిపురారం సహకార సంఘంలో ఐదు గ్రామాలు కలుపుకొని 1500 వందల రైతుల సభ్యత్వాలు ఉన్నాయని తెలియజేశారు. అనంతగిరి మండలంలో ఉన్న వాయిల సింగారం కలుపుకొని 2000 వేల వరకు రైతుల సభ్యత్వాలు ఉంటున్నాయన్నారు తిరిగి గతంలో ఉన్న త్రిపురవరం సహకార సంఘానే రైతులకు అన్ని విధాల మేలు జరిగే విధంగా పునర్ధరించాలని రైతులు కోరారు.

## అందని ద్రాక్షాలా మారిన ఆత్మీయ భరోసా

**పలు గ్రామాలలో భూమి ఉన్న వారికి రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా పై సర్వత్ర విమర్శలు**



దామరచర్ల, జనవరి 21, (ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల కార్యక్రమం పేదవారికి అందని ద్రాక్షలా మారిందని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఇందిరమ్మ పాలన చేయాలని మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల రూపకల్పన చేశారు. పథకాలు పేదవారికి అందాలంటే అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటుందని పలుమార్లు ముఖ్యమంత్రి ఉన్నత అధికారులకు రాష్ట్రంలోని పేదవాళ్ల లబ్ధిదారుల జాబితాకై అనేక సార్లు వారితో సమావేశం అయ్యారు. ఏది ఏమైనా ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి న అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామాలలోని లబ్ధిదారులను గుర్తించడంలో పలుచోట్ల విపలమైనట్లు ప్రతిపక్షం వారు విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా 6 గ్యారంటీల సంక్షేమ పథకాలకు వెంటనే ప్రజా పాలన కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాడు పలు దరఖాస్తులు లబ్ధిదారుల నుండి సేకరించారు. ఆ తర్వాత ఆరు గ్యారెంటీలలో ఏదో ఒక విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేశారు.అలాగే గ్రామాలలోని ఈనెల 21న ఇందిరమ్మ ఇల్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు పంపిణీ పై జరిగిన సర్వేలో పేదవారి పేర్లు రాక అవకతోకలుగా జరిగాయని నిరుపేద ఎస్సీ కులానికి చెందిన వారు అసహనం వ్యక్తం చేశారు.దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామం ఇన్చార్జి సూపర్వైజర్ ఎంఈఓ బాలాజీ నాయక ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు జాబిత వెల్లడించి సమయంలో పలువురు విమర్శలు చేశారు. ఉపాధి హామీ జాబు కార్డు ఉండి 2024 లో కూలి పని చేసిన ఆధారాలు ఉన్నప్పటికీ ఆత్మీయ భరోసా జాబితాలో పేరు రాకపోవడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి ప్రజా పాలన పేదవారి పక్షం అన్న మాటలకు కట్టుబడి ఉండి పార్టీలకు అతీతంగా నిజమైన పేదవారికి న్యాయం జరగాలని పేద ప్రజలు కోరుతున్నారు.

## కార్పొరేట్ ను తలదన్నేలా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

**ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల**



తుంగతుర్తి, జనవరి 21, (ప్రజా జ్యోతి ):

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వాసుపత్రి కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేల ఉండబోతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రి గా రూ.45 కోట్లతో విస్తరించే పనులను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తేదారుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. త్వరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను ఆసుపత్రి పరిశీలనకు తీసుకువస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తయితే మండల ప్రజలతో పాటు పరిసర మండలాల పేద ప్రజలందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ నిర్మల్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్,ఎల్సోజు నరేష్,కలకోట్ల మల్లేష్,మాచర్ల అనిల్,మంగళపల్లి నాగరాజు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రామసభలు ప్రారంభం

**–నిడమనూరు మండలం రాజన్నగూడెంలో అధికారులను ప్రశ్నించిన గ్రామస్థులు**





**నిడమనూరు, జనవరి 21(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం అందించే ప్రజా సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశానుసారం నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని గ్రామాల్లో అధికారులు మంగళవారం గ్రామసభలను ప్రారంభించి నిర్వహించారు. ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు మంజూరైన వారి జాబితాను గ్రామ సభలో ప్రకటించారు. పాలు పథకాలల్లో పేర్లు రాని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించడంతో ప్రజలు దరఖాస్తులు అధికారులు అందించారు. నిడమానూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో,త్రిపురారం గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చేసిన గ్రామసభలో అనర్హులకు పథకాల మంజూరిలో పేర్లు వచ్చాయని, అసలైన పేదలకు రాలేదని పలువురు అధికారులను నిలదీశారు.అదేవిధంగా రాజన్నగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డులు పథకంలో భాగంగా నలుగురు వ్యక్తులు అధికారులు ప్రకటించడం దారుణమని అధికారులు అసలైన అర్హులను గుర్తించి అమలు చేయాలని సమస్యలపై గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి,నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య,కోండాశ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మండలి చిన్న లింగయ్య, మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,ఎంఈఓ లావూరి వెంకన్న, సెక్రెటరీరామలింగయ్య,ఏపిఎంలక్ష్మీనారాయణ,ఎస్ఐగోపాల్‌రావు,దేవిరెడ్డినాగిరెడ్డి,మాజీపిఏసిఎస్‌చైర్మన్‌బత్తులఅశోక్, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు ,తదితరులు, పాల్గొన్నారు

# సీనియర్ కాంగ్రెస్ నేత యడవెల్లి రంగశాయిరెడ్డి కన్నుమూత



**నిడమనూరు, జనవరి 21(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన సీనియర్కాం గ్రెస్ నేత యడవెల్లి రంగశాయి రెడ్డి గత కొన్ని రోజులగా అనారోగ్యం కారణాలతో హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో తుమ్మడం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఉదయం ముకుందాపురం నుంచి తుమ్మడం వరకు రంగశాయి రెడ్డి మృతదేహాన్ని ర్యాలీ నిర్వహించి తుమ్మడంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు.